**తెలంగాణ ప్రభుత్వం**

# తూనికల కొలతల శాఖ కార్యాలయం

**గాంధీనగర్, హైదరాబాద్ - 500080**

**పత్రిక ప్రకటన :** **తేదీ : 20-08-2018**

## తెలంగాణ తూనికల కొలతల శాఖ పనితీరు భేష్
## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ, డైరెక్టర్
## శ్రీ రాజేశ్వర్ కుమార్

వినియోగదారుల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం పనితీరు చాలా బాగుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ, రాంచీ, డైరెక్టర్ శ్రీ రాజేశ్వర్ కుమార్ కొనియాడారు. ఎంఆర్‌పి కంటే అధికంగా వసూలు, తూకంలో మోసాలు వంటి విషయాల్లో వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విత్తనాలు, ఎరువుల ధరల విషయంలో మోసపోకుండా తెలంగాణ తూనికల కొలతల శాఖ తీసుకుంటున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు.

తూనికల కొలతల శాఖ చట్టం, నిబంధనలపై తెలంగాణ తూనికల కొలతల శాఖ నిర్వహించిన ఒక్కరోజు వర్క్‌షాప్‌లో డైరెక్టర్ శ్రీ రాజేశ్వర్ కుమార్ పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో అన్ని జిల్లాల తూనికల కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.

సోమవారం నాడు పౌరసరఫరాల భవన్‌లో తూనికల కొలతల శాఖ కంట్రోలర్ శ్రీ అకున్ సబర్వాల్‌తో రాజేశ్వర్ కుమార్ గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ కుమార్ గారు మాట్లాడుతూ తూనికల కొలతల శాఖ నిబంధనలపై ఉత్పత్తిదారులతో పాటు ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లలో అధిక ధరలపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై తెలంగాణ తూనికల కొలతల శాఖ సత్వరమే స్పందిస్తూ, చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా రైతులకు విక్రయించే విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న వ్యాపార సంస్థలపై తీసుకున్న చర్యలను కొనియాడారు. రైతులు మోసపోకుండా తూనికల కొలతల శాఖ నిబంధనలపై ఉత్పత్తిదారులతో సమావేశాలు నిర్వహించి అవగహాన కల్పించడం బాగుందని అన్నారు.

అధికారులు, సిబ్బంది పనితీరు మరింత మెరుగుపర్చుకునేందుకు వారికి వాహన సదుపాయం, ల్యాప్‌టాప్‌లు సమకూర్చడం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం, జిల్లాల్లో వర్కింగ్ స్టాండర్డ్ లాబొరేటరీలు, ఇలా శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

ఈ సందర్భంగా కంట్రోలర్ అకున్ సబర్వాల్ మాట్లాడుతూ షాపింగ్ మాల్స్, విత్తనాలు-ఎరువులు, మల్టీప్లెక్స్‌లు, సినిమాహాళ్లు, పెట్రోల్ బంకులు, వేబ్రిడ్జిలు, బ్రాండెడ్ కంపెనీల గోదాములు, జీఎస్‌టి నిబంధనల అతిక్రమణకు సంబంధించి గడిచిన మూడు నెలల్లో తూనికల కొలతల శాఖ 1276 కేసులు నమోదు చేసి రూ. 22 కోట్ల విలువ చేసే వస్తువులను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

**నోట్ :** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ, డైరెక్టర్ శ్రీ రాజేశ్వర్ కుమార్‌తో కంట్రోలర్ శ్రీ అకున్ సబర్వాల్

తూనికల కొలతల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది